మీ వార్త మాకు పంపండి: 92949 92992

16.07.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 89

TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

కాంప్లిమెంటరీ కాపీ www.telanganacapitalnews.com

పేజీలు 04



2

# వసతులు ఫుల్.. వైద్య సిబ్బంది నిల్..

**నాడు వైద్య సిబ్బందితో కళకళ.. నేడు సిబ్బంది లేక వెలవెల..**

## ఖాళీ అయిన స్టాఫ్ నర్సు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు

## రోగులకు తప్పని తిప్పలు

## జిల్లా వైద్య అధికారులు ఇటువైపు చూసేది ఎన్నడు..?




(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు)

నాడు వైద్య సిబ్బందితో కళకళలాడి వచ్చిన రోగులకు ఎటువంటి లోటు లేకుండా వైద్య సేవలు అందించిన ఈ ఆసుపత్రి నేడు వైద్య సిబ్బంది లేక వెలవెల పోతుంది. 30 పడకల ఆసుపత్రి ఏమో గాని కనీస వైద్య సిబ్బంది లేక ఇక్కడికి వచ్చే రోగులకు ఏమైందని అడిగే వైద్య సిబ్బంది కరువయ్యారు. వసతులు ఫుల్.. వైద్య సిబ్బంది నిల్ అన్నట్లుగా తయారైంది గోపాలరావు పేట ప్రభుత్వ దవాఖాన పరిస్థితి.ఉన్న ఒకరిద్దరు సిబ్బందితో రోగులకు సేవలు అందించలేక అవస్థలు పడుతున్న తీరు ఈ దవఖానలో నెలకొన్నది. నాడు ఇక్కడ రోగులకు వైద్య సేవలను అందించి అవార్డులు అందుకున్న నర్సులు ప్రమోషన్ల పైన మరో ఆసుపత్రికి వెళ్లేసరికి ఈ ఆస్పత్రి కనీస సిబ్బంది లేక వచ్చే రోగులకు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. మరి ఈ ఆసుపత్రి స్థితికి దిగజారడానికి తప్పు రాజకీయ నాయకులదా...? లేక వైద్యాధికారులదా....? అని అంతు చిక్కకుండా ఉన్నవి.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మిగతా 2

- భవిష్యత్ తరాన్ని కాపాడుకునేందుకు తప్పనిసరి..
- మొక్కలు నాటడం జీవితంలో ఒక భాగం కావాలి..
- ఇంటికి ఆరు చొప్పున నాటాలి..
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- శాతవాహన యూనివర్సిటీలో వనమహోత్సవం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్: భవిష్యత్తు తరాన్ని కాపాడుకునేందుకు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన 75 వనమహోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వన మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నదని తెలిపారు. ఒకప్పుడు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సంజయ్ గాంధీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. భవిష్యత్తు తరాన్ని కాపాడు కునేందుకు, పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఇంట్లో ఆరు మొక్కలు విధిగా నాటాలని, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు.

# జనాభాకు అనుగుణంగా వసతులు



2

# వసతులు ఫుల్.. వైద్య సిబ్బంది నిల్..

- నాడు వైద్య సిబ్బందితో కళకళ.. నేడు సిబ్బంది లేక వెల వెల..
- ఖాళీ అయిన స్టాఫ్ నర్సు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు
- రోగులకు తప్పని తిప్పలు
- జిల్లా వైద్య అధికారులు ఇటువైపు చూసేది ఎన్నడు..?

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** నాడు వైద్య సిబ్బందితో కళకళలాడి వచ్చిన రోగులకు ఎటువంటి లోటు లేకుండా వైద్య సేవలు అందించిన ఈ ఆసుపత్రి నేడు వైద్య సిబ్బంది లేక వెలవెల పోతుంది. 30 పడకల ఆసుపత్రి ఏమో గాని కనీస వైద్య సిబ్బంది లేక ఇక్కడికి వచ్చే రోగులకు ఏమైందని అడిగే వైద్య సిబ్బంది కరువయ్యారు. వసతులు ఫుల్.. వైద్య సిబ్బంది నిల్ అన్నట్లుగా తయారైంది గోపాలరావు పేట ప్రభుత్వ దవాఖాన పరిస్థితి. ఉన్న ఒకరిద్దరు సిబ్బందితో రోగులకు సేవలు అందించలేక అవస్థలు పడుతున్న తీరు ఈ దవఖానలో నెలకొన్నది. నాడు ఇక్కడ రోగులకు వైద్య సేవలను అందించి అవార్డులు అందుకున్న నర్సులు ప్రమోషన్ల పైన మరో ఆసుపత్రికి వెళ్లేసరికి ఈ ఆస్పత్రి కనీస సిబ్బంది లేక వచ్చే రోగులకు ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. మరి ఈ



ఆసుపత్రి స్థితికి దిగజారడానికి తప్పు రాజకీయ నాయకులదా...? లేక వైద్యాధికారులదా....? అని అంతు చిక్కకుండా ఉన్నవి.

**సిబ్బంది లేక వెలవెల..**

రామడుగు మండలం గోపాల్ రావు పేటలోని ప్రభుత్వ ఆసుపత్రి గతంలో ఇద్దరు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సులతో వచ్చే రోగులకు మంచి విశాలమైన వాతావరణంలో సేవలందించి కళకళలాడిన ఈ ఆసుపత్రి నేడు కనీస సిబ్బంది లేక వెలవెల పోతున్నది. గతంలో రోజుకు 100 నుండి 200 వరకు ఓపీలు చూసిన ఇక్కడి వైద్యులు వారు అందించిన సేవలకు గాను ఇక్కడ ఉన్న యువకులు సన్మానాలు చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. ఇంతటి ఘనత కలిగిన ఈ ఆసుపత్రికి అంబులెన్స్ కావాలని గ్రామస్తులు కోరగా ఈ ఆసుపత్రికి గతంలో అంబులెన్స్ ను సైతం కేటాయించారు. ఇవన్నీ వసతులు ఉన్నా కానీ ఇప్పుడు మాత్రం అందుకు భిన్నంగా ఈ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది లేక బోసిపోతున్నది. వాస్తవానికి ఇక్కడి నుండి పలువురు స్టాఫ్ నర్సులు ప్రమోషన్ పైన వేరే ఆసుపత్రికి కొద్ది రోజుల క్రితం వెళ్లారు. వారి స్థానంలో జిల్లా వైద్యాధికారులు మరొకరిని కేటాయించాలి కానీ అప్పటినుండి నేటి వరకు ఈ ఆసుపత్రి వైపు జిల్లా వైద్యాధికారులు ఈ ఆస్పత్రిలో వసతులు చూసిన దాఖలాలు కూడా లేవని స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగులకు ఎమర్జెన్సీ అయితే కనీసం నైట్ డ్యూటీ చేసే స్టాఫ్ నర్స్ లేని పరిస్థితి నెలకొన్నదనీ అంటున్నారు. ఎమర్జెన్సీ అని ఈ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆసుపత్రి గేటు దర్శనం ఇవ్వడంతో రోగులు ఏమి చేయలేక ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వేలకు వేలు ఖర్చు చేసి వైద్యం చేసుకుంటున్నా పరిస్థితి ఏర్పడిందని జిల్లా వైద్యాధికారులపై ఇక్కడి సమీప గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రోగులకు తప్పని తిప్పలు..!**

అసలే వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ఇప్పటికే గ్రామాలలో వ్యాపించి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు సోకి సమీప గ్రామస్తులు ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు. అయినా కూడా జిల్లా వైద్య యంత్రాంగం ఇటువైపు చూడరేం అని వారి తీరుపై సమీప గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ వైద్య సిబ్బంది ఉంటే సమీప గ్రామస్తులకు సీజనల్ వ్యాధులపై కనీస అవగాహన తెలిపే వారని సిబ్బంది లేకపోవడంతో ఒకరిద్దరి సిబ్బందిపై పని ఒత్తిడి పడుతున్నదని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇప్పుడున్న అరకొర వైద్య సిబ్బంది ఒక్కరే రెండు మూడు పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినా కూడా అద్భుతమైన సేవలందిస్తూనే అవస్థలు పడుతున్నారని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. మరి ఇప్పటికైనా ఈ ఆసుపత్రి పై ఆధారపడ్డ సమీప గ్రామస్తులు రోగాల బారిన పడకుండా ఈ ఆసుపత్రి పరిస్థితులను స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఓట్ల కోసమే మమ్మల్ని వాడుకోకుండా ఇలాంటి ఆపత్కాలంలో రోగాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఎప్పటికైనా ఉంటుందని అంటున్నారు. అలాగే ఆసుపత్రి భాగోగాలు చూసుకోవాల్సిన జిల్లా వైద్యాధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి ఈ ఆసుపత్రిలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి ఈ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకురావాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

# జనాభాకు అనుగుణంగా వసతులు

- పనులకు ఎన్ని నిధులైనా ఇస్తాం
- నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన
- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడ పట్టణ జనాభాకు అనుగుణంగా వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అమృత్ 2.0 లో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులోని బాలానగర్లో 14 కోట్ల రూపాయల నిధులతో నీటి సరఫరా పథకానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ చైర్పర్సన్ మాధవి తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు త్రాగు నీటి వసతి కల్పించేందుకు ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధమని ప్రకటించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. సాగు,త్రాగు నీరు,విద్య, వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా 2005 లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 1731 కోట్ల తో ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఇక్కడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బింగి మహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

**ఏబీవీపీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ మారవేని రంజిత్ కుమార్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హాస్టల్స్ రాష్ట్ర కన్వీనర్ మారవేని రంజిత్ మట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని ఎన్ని సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలో గుట్టపెల్లి చెరువు తండా ప్రభుత్వ పాఠశాలలో అసలు ఉపాధ్యాయులే లేరని, రాచర్ల బొప్పాపూర్ హై స్కూల్ లో 455 విద్యార్థులు ఉంటే 12 మంది ఉపాధ్యయులు మాత్రమే ఉన్నారన్నారు. ప్రైమరీ స్కూల్ లో 180 మంది విద్యార్థులు ఉంటే కేవలం ముగ్గురు టీచర్లు మాత్రమే ఉన్నారు. రాచర్ల గొల్లపెల్లి అంబేద్కర్ నగర్ లోని ప్రైమరీ పాఠశాల లో 75 మంది విద్యార్థులు ఉంటే ఒక టీచర్ మాత్రమే ఉన్నారు. కేవలం కొన్ని ఉదాహరణలు




మాత్రమే ఇంకా చాలా పాఠశాలల ఇదే దుస్థితి ఉందని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా టీచర్స్ లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, అనేక పాఠశాలల భవనాలు శిథిలావస్థ లో ఉన్నాయి. తెలంగాణలో ప్రభుత్వాలు మారినా విద్యార్థుల బతుకులు మారుతలేవన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, నాయకులు కొప్పుల నవీన్, శశాంక్, సాయి, అరవింద్, సాయికిరణ్, తరుణ్, ప్రశాంత్, నగేష్, విష్ణు, భార్గవ్, రమణ, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** భవిష్యత్తు తరాన్ని కాపాడుకునేందుకు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన 75 వనమహోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వన మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నదని తెలిపారు. ఒకప్పుడు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సంజయ్ గాంధీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. భవిష్యత్తు తరాన్ని కాపాడు కునేందుకు, పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఇంట్లో ఆరు మొక్కలు విధిగా నాటాలని, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాల్లో అవసరమైన పూలు, పండ్ల మొక్కలను అధికారులు అందిస్తారని తెలిపారు. యూనివర్సిటీ నిర్మాణం సందర్భంగా ఇన్ని మొక్కలు కనిపించలేదని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ హయంలో యూనివర్సిటీ శంకుస్థాపన జరిగిందని తెలిపారు. అప్పుడు తాను మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నానని పేర్కొన్నారు. 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ కేటాయించడం జరిగిందని తెలిపారు. అప్పుడు కేసిరెడ్డితో పాటు అధికారులను తీసుకొచ్చి స్థల సేకరణతో పాటు యూనివర్సిటీ నిర్మాణానికి కృషి చేశామని పేర్కొన్నారు. యూనివర్సిటీలో ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు నాటేందుకు అధికారులు, విద్యార్థులు, సిబ్బంది కృషి చేయాలని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 43 లక్షల మొక్కల పెంపకానికి ప్రభుత్వం లక్ష్యం విధించిందని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు అందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజలు తమ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మొక్కకు అధికారులు జియో టాకింగ్ చేయాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే మొక్కలే నాటాలని, ఈ అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఆక్సిజన్, నీడ, పండ్లు పూలు అందించే మొక్కలు నాటాలని సూచించారు. తల్లి పేరు మీద, కుటుంబ సభ్యుల పేరు మీద, ఇష్టం వచ్చినవారు పేర్ల మీద మొక్కలు నాటవచ్చని పేర్కొన్నారు. మొక్కలను సంరక్షించే బాధ్యతను అందరు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ వరప్రసాద్, ఆర్డీఓ కే మహేశ్వర్, డీఆర్డిఓ శ్రీధర్, డిఎఫ్ఓ బాలమణి, తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో ప్రభు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పెన్షనర్ల సమస్యలు మరియు 398 రూపాయల వేతనంతో పని చేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ పెన్షనర్ల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు టీ.జీ.పి.జె.ఎ.సి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ప్రధానంగా పెండింగ్లో ఉన్న పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, 398 వేతనంతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు పనిచేసిన కాలానికి ఆంధ్రప్రదేశ్లో ఇచ్చిన విధంగా రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ పెన్షన్ బెనిఫిట్ లు ఇవ్వాలని,బకాయి ఉన్న నాలుగు డీఏలను తక్షణమే మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని, ఉచిత నగదు రహిత వైద్యం అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో అందించాలని, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర స్థాయిలో డైరెక్టరేట్ ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయాలని, క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ను పది సంవత్సరాలకు కుదించాలని కోరుతూ నిరసన తెలిపారు అనంతరం గౌరవ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పెన్షనర్స్ సంఘము అధ్యక్షులు వి. మధుసూదన్ రావు , ప్రధాన కార్యదర్శి పంజాల




వెంకటేశ్వర్లు,పెన్షనర్స్ జేఏసీ నాయకులు ఏ.రాజేశ్వరరావు, పి.రాజేశ్వరరావు, ఎస్. రాజేశ్వరరావు, సిహెచ్.జనార్దన్, ఎండి రియాజుద్దీన్, కే రమేష్, ఎస్.భూమ్ రావు,వెంకట రమణారెడ్డి, దేవరాజం, సత్తయ్య, ఎస్.రాధా కిషన్, రామచంద్రం, అంజయ్య, హనుమంత రెడ్డి, రాజన్న, ఆనంద రెడ్డి, ఎస్.విశ్వజ్ఞాచారి, శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాగిలాలతో తనిఖీలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ వేములవాడ:** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో ఈ రోజు వేములవాడ పట్టణ పరిధిలోని బస్టాండ్, పాన్ షాప్ లు,కిరణ షాప్ ,మొదలగు ప్రాంతల్లో టౌన్ సి.ఐ వీరప్రసాద్ గారి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ సి.ఐ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు ఆనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద , పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# కోలగని శ్రీనివాస్ దాతృత్వం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ నగర పాలక సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ నేపాల్ కు చెందిన నిరుపేద విద్యార్థుల చదువుల కోసం చేయూతనందించారు. నేపాల్ కు చెందిన సంతోష్ కళావతి అనే దంపతులు బతుకు తెరువు కోసం కరీంనగర్‌కు వచ్చి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో పనిచే స్తూ జీవన ఉపాధి కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఆసీస్ (10), కార్తీక్ (8), ఒక కుమార్తె సాన్విక (6) ఉన్నారు. పిల్లలను చదివించలేని నిరుపేద పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఉన్న విషయాన్ని కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి తీగలగుట్టపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చేర్పించారు. పిల్లలకు అవసరమైన నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్ ఇతర సామాగ్రిని కార్పొరేటర్ శ్రీనివాస్ అందించారు. పిల్లల తల్లిదండ్రులు ఈ సందర్భంగా కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## చందుర్తి-మోత్కురావుపేట రోడ్ నిర్మాణం

# త్వరితగతిన పూర్తి చేయాలి

### ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, చందుర్తి:** చందుర్తి మండల కేంద్రం నుండి మోత్కురావుపేట వరకు ప్రగతిలో ఉన్న రోడ్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సోమవారం చందుర్తి – మోత్కురావుపేట వరకు నిర్మిస్తున్న రోడ్ ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి విప్ క్షేత్ర స్థాయిలో సందర్శించి, రోడ్ నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై ఆరా తీశారు. అటవీ శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు రోడ్ నిర్మాణానికి చేపడుతున్న చర్యలను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ కు వివరించారు. 6.5 కిలోమీటర్ల రోడ్ నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని ఆర్ అండ్ బి ఏఈ వివరించారు. 3.4 కిలోమీటర్ల రోడ్ నిర్మాణం కోసం అటవీ శాఖ నుండి అనుమతి రావాలని పేర్కొన్నారు. నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి అనుమతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అటవీ శాఖ అధికారిని ప్రభుత్వ విప్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అటవీ శాఖ అధికారి బాలామణి, ఆర్డీఓ రాజేశ్వర్, ఆర్అండ్ బి ఏఈ సతీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ క్యాపిటల్ న్యూస్‌కు స్పందన

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మండల కేంద్రం బెజ్జంకిలో 'వ్యాధులకు కేరాఫ్ అడ్రస్‌గా గ్రామాలు' అనే శీర్షికతో ఈనెల 10వ తేదీన తెలంగాణ క్యాపిటల్ న్యూస్ లో వార్త ప్రచురిత కావడం జరిగింది. ఈ వార్తకు స్పందనగా బెజ్జంకి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీకి హాజరైన మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే దృష్టికి పలువురు తీసుకెళ్లడం జరిగింది. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే బెజ్జంకి అంబేద్కర్ చౌరస్తా నుండి కరీంనగర్ వైపు వెళ్లే రహదారిలో నీరు నిలిచి ఉన్న ప్రదేశాన్ని స్వయంగా పరిశీలించి, ఆ సమీప ప్రాంతాల ఇళ్ల యజమానులతో మాట్లాడడం జరిగింది. అనంతరం అక్కడున్న అధికారులతో, నిలిచి ఉన్న నీటిని తక్షణమే కాలువ ద్వారా కిందికి పంపించాలని ఆదేశించి నారు. ఆయన ఆదేశంతో అప్పటికప్పుడే ప్రొక్లైన్ ను తెప్పించి కాలువను తీసి నీటిని కిందకు మళ్ళించడం జరిగింది. దీనితో పలువురు ఇళ్ళ యజమానులు తెలంగాణ క్యాపిటల్ న్యూస్ యాజమాన్యానికి, స్పందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.









# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ శాఖకు 73, సర్వే కార్యాలయంకు 5, డీసీఎస్ఓ కార్యాలయంకు 7, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంకు 23, డీడబ్ల్యూఓ కార్యాలయంకు 4, ఉపాధి కల్పన కార్యాలయంకు 6, ఎస్డీసీ కార్యాలయంకు 2, ఎంపీడీవో కార్యాలయం కోనరావుపేటకు 2, ఎంపీడీవో కార్యాలయం తంగళ్లపల్లికు 4, మిషన్ భగీరథ కు 2, ఎక్సైజ్ కు 1, డిపిఓ కు 4, ఎంపీడీవో చందుర్తి కి 1 , పోలీస్ శాఖ మూడు, విద్యాశాఖకు 5, డి సి ఓ కు రెండు, డి ఆర్ డి ఓ కు 1, సెస్ కు2, మున్సిపల్ కమిషనర్ వేములవాడ కు 2, పశు సంవర్ధక శాఖకు ఒకటి అర్జీలు వచ్చాయని తెలిపారు.ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లపల్లి టూ గన్నేరువరం
# బస్సుకు మోక్షం ఎన్నడో..?



తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం: మండల కేంద్రంగా ఎరుపాటు చేసినప్పటికి కనీస సౌకర్యాలు లేక మండల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. గుండ్లపల్లి, కొండాపూర్, జంగపల్లి, మాదాపూర్ గ్రామాల నుండి మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు బస్సు సౌకర్యం లేక ఆటోలు సమయానికి రాక గంటల తరబడి నిరీక్షించడం జరుగుతుంది వివిధ పనుల నిమిత్తం గన్నేరువరం మండల ప్రజలు హైదరాబాద్ నుండి రావాలి అంటే గుండ్లపల్లి వరకు మూడు గంటల సమయం పడితే గుండ్లపల్లి నుండి గన్నేరువరం మండల కేంద్రానికి రావడానికి రెండు గంటల సమయం పడుతుంది. అదేవిధంగా గన్నేరువరం నుండి హైదరాబాదు వెళ్లాలనుకునే వారికి కరీంనగర్ వెళ్లి కరీంనగర్ నుండి గుండ్లపల్లి మీదుగా హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. ఒకవేళ గన్నేరువరం నుండి గుండ్లపల్లి వరకు వెళ్లి గుండ్లపల్లి దగ్గర హైదరాబాద్ బస్సు ఎక్కుదాం అనుకుంటే గన్నేరువరం నుండి గుండ్లపల్లి కీ బస్సు సౌకర్యం లేదు ఈ విషయం గురించి అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు అతిగతి లేదు .కావున రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గన్నేరువరం మండల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరచాలని పల్లెల రాము మనవి చేశారు.

# మహిళల భద్రత షీ టీం బాధ్యత

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** మహిళల భద్రతయే బాధ్యతగా షీ టీం పనిచేస్తుందని సిద్దిపేట షిటీం బృందం సభ్యులు ఏఎస్ఐ కిషన్, బెజ్జంకి ఏఎస్ఐ శంకర్ రావు స్పష్టం చేశారు. వారు సోమవారం బెజ్జంకి మండలంలోని దాచారం ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని , విద్యార్థులకు మహిళలకు రక్షణగా ఉన్న చట్టాల గురించి, షీ టీం నిర్వహిస్తున్న విధులు, బాధ్యతల గురించి, షిటీం ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి వివరంగా తెలపడం జరిగింది. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్స్ చట్టం, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించినారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియాకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని స్పష్టం చేశారు. భవిష్యత్తు గురించి ఆలోచించాలని వారు కోరినారు. చదువుకునే సమయంలో విద్యార్థులు ఎవరు చెడు అలవాట్లకు, డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాలకు గురికాకుండా అప్రమత్తమై మసులుకోవాలని హితవు పలికినారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి చారించాలని కోరినారు. సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి, సత్యానంద్ ఉపాధ్యాయులు ఐలేని రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, సిద్ధిరాములు, తిరుపతి, మంజులత, సుమలత, శ్రీనివాస్, కానిస్టేబుల్లు మమత, వీణకుమారి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** ఇటీవల అనారోగ్యానికి గురై బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర ప్రభాకర్ తండ్రి మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను మానకొండూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయనతోపాటుగా బీఆర్ఎస్ నేతలు లింగాల లక్ష్మణ్, పాకాల మహిపాల్ రెడ్డి, కచ్చు రాజయ్య, సుధగోని రాజయ్య, నాగభూషణం, బిగుళ్ళ దుర్గా సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం:** మండలంలోని రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజి వద్ద నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో నిలిచిన మురికి నీరు, అపరిశుభ్ర వాతావరణన్ని చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు పడుకోవడానికి బల్లలు లేవని, మురికి నీటితో దుర్వాసన, ఈగలు దోమల వలన అనారోగ్యం పాలవుతున్నామని గోడువెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో సరైన సదుపాయాలు లేవని అనేకమంది విద్యార్థులు తల్లిదండ్రులు తమకు ఫిర్యాదు చేశారని అందుకోసమే ఆకస్మికతనికి చేపట్టినట్టు ఆయన తెలిపారు. పాఠశాల ఆవరణలో ఉన్న మురికి నీటి నిల్వ, అసౌకర్యాల గురించి బీసీ వెల్ఫేర్ శాఖ ఉన్నత అధికారులకు ఫోన్ చేసి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. మళ్లీ పది రోజుల తర్వాత పాఠశాలను సందర్శిస్తానని, పాఠశాల విద్యార్థులకు చక్కని చదువు తోపాటు ఆహ్లాదకర వాతావరణం అవసరమని అన్నారు. తన నియోజకవర్గంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తనపై ఉన్నదని, విద్యార్థుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి..

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్**



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** సమాజం నుంచి డ్రగ్స్ అనే మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టాలని, ఇందుకు అందరం కలిసి కృషి చేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో డ్రగ్స్ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాస్థాయి అధికారులతో నార్కో కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్లు, కాలేజీల్లో డ్రగ్స్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడినా, విక్రయించినా అధికారులు ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు చేపట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోనీ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కాన్సియస్నెస్ క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పోలీసులు గ్రామాల్లో విస్తృతంగా పెట్రోల్ నిర్వహించాలని సూచించారు. యువత వ్యసనాల బారిన పడకుండా సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. సమస్యను మొగ్గలోనే తుంచి వేస్తే దానికి పరిష్కారం ఉంటుందని, పెద్దదైన తర్వాత ఇబ్బందులు వస్తాయని తెలిపారు. యువత లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలని తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ము చేయవద్దని సూచించారు. వివిధ అంశాలపై అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

**ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి**

ప్రజావాణి, ప్రజా దర్బార్ ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు వివిధ సమస్యలపై విన్నవించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటారని, వారి సమస్యలు అధికారులు పరిష్కరిస్తూ అండగా నిలవాలని పేర్కొన్నారు. ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి 307 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో నగరపాలక సంస్థ కార్యాలయానికి 44, ఆర్డీవో కార్యాలయానికి 15, డిపిఓ కార్యాలయానికి 14, జిల్లా వైద్య అధికారి కార్యాలయానికి 11, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 17, హుజురాబాద్, రామడుగు కార్యాలయాలకు 11 చొప్పున, కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయానికి 12, చిగురు మామిడి తహసిల్దార్ కార్యాలయానికి 10 దరఖాస్తులు వచ్చాయి. మిగతావి పలు కార్యాలయాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయి. వీటిని అధికారులు సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, కలెక్టరేట్ ఏఓ సుధాకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# భూమి హద్దులు చూపించాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, పెద్దపల్లి:** రామగుండం మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ రెవెన్యూ పరిధిలోని (పవర్ హౌస్ కాలనీలో) గల సర్వేనెంబర్ 69/2/1/1లో కమటం ఆగయ్య పేరును మొత్తం విస్తీర్ణం ఎ 2.20 గుంటల భూమిలో నుండి విస్తీర్ణం ఏ 0.05 గుంటల భూమిని కమటం ఆగయ్య వద్ద నుండి ఖరీదు చేసి పెద్దపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు దస్తావేజు నెంబర్ 2777/2018 గా తేదీ 17 /4/ 2018 న పేరున రిజిస్ట్రేషన్ కాబడినటువంటి భూమి ప్రస్తుతం కమటం ఆగయ్యకు చెందిన విస్తీర్ణం ఏ 2.20 గుంటల భూమిలో నుండి నా యొక్క భూమి ఏ 0.05 గుంటలు పోగా మిగతా విస్తీర్ణంలో నుండి ఏ 2 గుంటల భూమిని ఇతరులకు విక్రయించారు. సదరు భూమిని కొనుగోలు చేసినటువంటి వారు ఆ భూమిని ప్లాట్లుగా విభజించి ఇతరులకు విక్రయిస్తున్నారు. హన్మండ్ల లావణ్య పేరు మీద రిజిస్ట్రేషన్ అయిన భూమిని ప్లాట్లుగా విభజించి నటువంటి భూమిలో ఉన్నందున తన పేరు రిజిస్ట్రేషన్ అయిన భూమికి హద్దులు చూపించి న్యాయం చేయాలని హన్మండ్ల లావణ్య ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సమస్యపై తేదీ గత నెల సబ్ రిజిస్టర్ కార్యాలయం రామగుండంకి ఫిర్యాదు చేశారు. తన భూమి హద్దులు చూపించిన తర్వాత ప్లాట్ల విక్రయానికి అనుమతించగలరని హన్మండ్ల లావణ్య విజ్ఞప్తి చేశారు.